

కోదండ రామాలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠకు రూ.21 వేల విరాళం అందజేత

శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా

02

సంగారెడ్డి మెదక్

సోమవారం 16 నవంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:07

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ల లా భావించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

- అర్హులైన ప్రతి ఒక్కరికీ పార్టీలకతీతంగా పెన్షన్లు
- మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం పెద్దపీట
- రాష్ట్రవ్యాప్తంగా 4లక్షల 50,000 మందికి పింఛన్లు మంజూరు చేసాం
- మెదక్ జిల్లాలో 11వేల మందికి నూతన పింఛన్లు మంజూరయ్యాయి
- వితంతువులకు, ఒంటరి మహిళలకు,దివ్యాంగులకు
- చేనేత మరియు గీత కార్మికులకు పింఛన్ లిఆత్మగౌరవంతో జీవించే ఆసరా భరోసా
- రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ



నవంబర్ 15 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

ఒంటరి మహిళలు, వితంతువులు, ఇతర అర్హులైన వర్గాలకు ఆర్థిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నూతన చేయూత పింఛన్ల కార్యక్రమాన్ని చేపట్టిందని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహఅన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పార్టీలకతీతంగా పింఛన్లు మంజూరు చేస్తున్నామని అయన స్పష్టం చేశారు..మెదక్ జిల్లా టేక్మాల్ మండలం బొడ్మట్‌పల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో టేక్మాల్, అల్లాదుర్గం, రేగోడ్ మండలాలకు చెందిన లబ్ధిదారులకు నూతన చేయూత పింఛన్ ల మంజూరు ఉత్తర్వులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల నూతన పింఛన్లు మంజూరు చేయగా, ఒక్క మెదక్ జిల్లాలోనే 11 వేల పింఛన్లు మంజూరయ్యాయని తెలిపారు. ఇందులో టేక్మాల్, అల్లాదుర్గం, రేగోడ్ మండలాలకు కలిపి





1,400 పింఛన్లు అందజేస్తున్నట్లు వెల్లడించారు.మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలనే లక్ష్యంతో ప్రభుత్వం మహిళా సంఘాలకు పెద్దఎత్తున ప్రోత్సాహం అందిస్తోందన్నారు. బ్యాంకు లింకేజీ లేకుండానే లక్షల రూపాయల రుణాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఇందిరమ్మ క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, డ్రోన్ల నిర్వహణ వంటి రంగాల్లో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని వివరించారు.రాష్ట్రంలో గుడిసెలు లేని సమాజాన్ని నిర్మించాలనే సంకల్పంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందని మంత్రి తెలిపారు.

మిగతా 2 లో

జగ్గారెడ్డి దంపతులకు వివాహ పత్రిక అందజేసిన రమేష్ పటేల్ దంపతులు

సంప్రదాయబద్ధంగా శాలువలతో సత్కరించి, స్వీట్లు అందజేసిన వధువు కుటుంబ సభ్యులు

ఈ నెల 25న సంగారెడ్డి గంజ్ మైదాన్‌లో భరత్ సాయి రెడ్డి, పాలక్ పటేల్ వివాహం







పటేల్‌తో పాటు జగ్గారెడ్డి కుమార్తె జయారెడ్డి, అల్లుడు గుణ చైతన్య రెడ్డి, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, నిర్మలా జగ్గారెడ్డి దంపతులకు కాబోయే వియ్యంకుడు రమేష్ పటేల్ దంపతులు ఆదివారం వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. సంగారెడ్డి పట్టణంలోని రామ్‌నగర్‌లో గల జగ్గారెడ్డి స్వగృహానికి విచ్చేసిన రమేష్ పటేల్ దంపతులు సంప్రదాయబద్ధంగా జగ్గారెడ్డి దంపతులను శాలువలతో సత్కరించి, స్వీట్లు అందజేసి వివాహానికి ఆహ్వానించారు.జగ్గారెడ్డి, నిర్మల దంపతుల కుమారుడు భరత్ సాయి రెడ్డి, రమేష్ పటేల్ దంపతుల కుమార్తె పాలక్ పటేల్ వివాహం ఈ నెల 25న సంగారెడ్డి పట్టణంలోని గంజ్ మైదాన్‌లో జరగనున్న విషయం తెలిసిందే.ఈ కార్యక్రమంలో కాబోయే వధూవరులు భరత్ సాయి రెడ్డి, పాలక్

కల్హేర్ మండలంలో 292 మందికి కొత్త పింఛన్లు మంజూరు

- వివిధ వర్గాల లబ్ధిదారులకు ఆర్థిక భరోసా..

ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు

కల్హేర్, నవంబర్ 15, ప్రజాజ్యోతి:

కల్హేర్ మండలంలో వివిధ వర్గాలకు చెందిన 292 మందికి ప్రభుత్వం కొత్తగా పింఛన్లు మంజూరు చేసింది. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఒంటరి మహిళలకు ఈ పింఛన్లు కేటాయించినట్లు సమాచారం.ప్రభుత్వం సామాజిక భద్రతకు ప్రాధాన్యతనిస్తూ అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు అందజేస్తోంది. కొత్తగా పింఛన్లు మంజూరు కావడంతో లబ్ధిదారుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ప్రతి నెలా అందే పింఛను తమ కుటుంబ అవసరాలకు, మందులు, నిత్యావసర ఖర్చులకు ఎంతో ఉపయోగపడుతుందని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.తమకు ఆర్థిక భరోసా కల్పిస్తూ పింఛన్లు మంజూరు చేసిన ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.



సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ల లా భావించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి

ప్రతి నియోజకవర్గానికి ఏటా 3,800 ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా టేక్మాల్, అల్లాదుర్గం, రేగోడ్ మండలాలకు 1,400 ఇళ్లు కేటాయించగా, ఇప్పటివరకు 400 ఇళ్ల నిర్మాణం పూర్తయిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతలవారీగా ఇళ్లు మంజూరు చేస్తామని, ఇళ్ల విషయంలో ఎవరూ ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు.సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు.టేక్మాల్, అల్లాదుర్గం, రేగోడ్, అందోల్, బొడ్మాట్ పల్లి వంటి వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటుకు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. ఈ ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే స్థానిక నిరుద్యోగ యువతకు, నైపుణ్యం కలిగిన యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.కొత్తగా మంజూరైనపింఛన్లలో రేగోడు అల్లాదుర్గ్, టేక్మాల్ మండలాల్లో వితంతువులు,965 ఒంటరి మహిళలు166 , దివ్యాంగులు 195 గీత కార్మికులు 60 మంది ఉన్నారనితెలిపారు .కుటుంబ పెద్దను కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎందరో మహిళలకు పింఛన్ ఆత్మగౌరవంతో జీవించే భరోసానిచ్చింది. అని వివరించారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి అంబదాస్ రాజేశ్వర్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, మెదక్ ఇంచార్జ్ ఆర్టీవో రామకృష్ణ, టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పట్లోళ్ల విష్ణువర్ధన్ రెడ్డి, అల్లాదుర్గ్, రేగోడు, టేక్మాల్ మండలాల ఎంపీడీవోలు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కోదండ రామాలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠకు రూ.21 వేల విరాళం అందజేత

మొదటిపేజీ తరువాయి

శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 15:

మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలోని పురాతన శ్రీ సీతా రాములవారి కోదండ రామాలయంలో నిర్వహించిన ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి,ధార్మిక కార్యక్రమాల నిర్వహణకు తన వంతు సహాయంగా రూ.21,000 (ఇరవై ఒక్క వేల రూపాయలు) నగదును పురోహితులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వరాల గణేష్,షేక్ దావూద్,వార్డు సభ్యులు దానబోయిన కృష్ణ,ఈసారపు రాజు గౌడ్,కోలా కిషన్, షేక్ అలీ,వజ్జే శ్రీనివాస్ స్వామి, కమలయ్య గారి వెంకటేష్,బాసంపల్లి ప్రభులింగం గౌడ్,వర్రే మల్లేష్ యాదవ్, మెతుకు మల్లేష్,రాజిపేట్ చిన్న రాములు,లస్కరి ఆంజనేయులు,కార్తీక్ యాదవ్,సంఘని భరత్,కొత్తపేట నిశాంత్,సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

రైతుసంఘం ఆలిండియా 36 వ మహాసభలు

- బహిరంగ సభకు మెదక్ జిల్లా నుండి తరలి వెళ్లిన ప్రజా సంఘాల నాయకులు

నవంబర్ 15 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

నల్గొండ జిల్లాలో రైతు సంఘం ఆలిండియా 36 వ మహాసభల బహిరంగ సభకు మెదక్ జిల్లా నుండి ఆయా ప్రజా సంఘాల నాయకులు తరలి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటీయు జిల్లా కార్యదర్శి ఏ మల్లేశం మాట్లాడుతూ నవంబర్ 15వ తేదీ నుండి 18వ తేదీ వరకు నల్గొండ జిల్లాలో రైతు సంఘం మహాసభలో జరగబోతున్నాయని ఆ మహాసభల సందర్భంగా మొదటి రోజు 15వ తేదీన బహిరంగసభజరుగుతుందని,ఈ బహిరంగ సభకు మెదక్ జిల్లా నుండి సిఐటీయు, వికలాంగుల సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, రైతుల, కార్మిక సంఘం, విద్యార్థి సంఘం ,డివైఎఫ్ఐ రంగం, మహిళా సంఘాలు మెదక్ నుండి బయలుదేరి వెళ్లడం జరిగిందన్నారు. బహిరంగ సభకు సీఎం పార్టీ ఆల్ఇండియానాయకురాలు కామ్రేడ్ బృందా కారత్ హాజరై ప్రసంగించనున్నట్లు ఆయన తెలిపారు. బహిరంగ సభ అనంతరం మహాసభ ప్రతినిధుల సభ ప్రారంభం అవుతుందన్నారు.గత మూడు సంవత్సరాల క్రితం జరిగిన మహాసభ కర్తవ్యాలను దేశంలో అమలైన తీరని అనుభవాలను చర్చించుకొని దేశవ్యాప్తంగా ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ మహాసభలలో చర్చించడం జరుగుతుందన్నారు. దేశంలో రైతులు పడుతున్న ఇబ్బందులను ఎదుర్కోవడానికి భవిష్యత్తులో ఏ విధంగా ఉద్యమాలు,పోరాటాలు నిర్వహించాలి అనేది ఈ మహాసభల్లో ఆల్ ఇండియా నాయకత్వంతో పాటు అన్ని రాష్ట్రాల ప్రతినిధులు సుమారు వెయ్యి మంది చర్చల్లో పాల్గొంటారన్నారు. రాబోయే మూడు




సంవత్సరాల లో పోరాటాలను రూపొందించడం కోసం ఆల్ ఇండియా నూతన కమిటీని ఈ మహాసభలలో ఎన్నుకోవడం జరుగుతుంది అన్నారు. బహిరంగ సభకు వెళ్ళిన వారిలో ఆయా ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

వివాహ వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు

నవంబర్ 15 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

మెదక్ జిల్లా కొల్చారం మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన ?ఆకెమ్ ఎల్లమ్మ - ప్రభు యాదవ్‌ల కుమార్తె భూమిక వివాహ వేడుకకు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. కిష్టాపూర్ గ్రామ సర్పంచ్ సాదుల స్వప్న ఉషయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎంచర్ల శేఖర్ యాదవ్, చిన్న పటేల్, హెడ్ కానిస్టేబుల్ టమాటం సురేందర్, బూత్ అధ్యక్షులు ఎంబరి శేఖర్ యాదవ్, ఎంబరి శ్రీనివాస్ యాదవ్, ఆకెమ్ శేఖర్ యాదవ్, చల్లా నవీన్ యాదవ్, అస్సాల రమేష్ తదితరులు ఈ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించి శు భాకాంక్షలుతెలియజేశారు.



నేడునర్సాపూర్‌లో మంత్రి వివేక్ వెంకటస్వామి పర్యటన

- డిసిసి అధ్యక్షులు

- ఆంజనేయులు గౌడ్

నవంబర్ 15 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

నర్సాపూర్ పట్టణంలో నేడు (16-11-2026) రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పర్యటించనున్నారు.ఈ సందర్భంగా నర్సాపూర్ పట్టణంలోని శ్రీ సాయి కృష్ణ గార్డెన్స్‌లో నూతనంగా మంజూరైన ఆసరా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి మంత్రి వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరై, నూతన పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలను అందజేయనున్నారు.

కార్యక్రమ వివరాలు:

- తేదీ: 16-11-2026, సోమవారం- సమయం: ఉదయం 10:00 గంటలకు- వేదిక: శ్రీ సాయి కృష్ణ గార్డెన్స్, నర్సాపూర్‌నూతనంగా పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ కోరారు.



వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ

రాయికోడ్ నవంబర్ 15 (ప్రజాజ్యోతి):

రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ గారు సంగారెడ్డి పట్టణంలోని శ్రీ గోకుల్ గార్డెన్స్‌లో జరిగిన మనోజ్ కుమార్ -- మనిషా వివాహ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.రాయికోడ్ మండల సింగీతం గ్రామ మాజీ సర్పంచ్ రాయిపల్లి కృష్ణయ్య గారి కుమారుడైన మనోజ్ కుమార్ వివాహ మహోత్సవంలో పాల్గొన్న మంత్రి దామోదర్ రాజనర్సింహ గారు నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.మంత్రి రాకతో వివాహ వేడుకలో సందడి నెలకొంది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు సంతోషం వ్యక్తం చేశారు. వారి వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేదార్నాథ్ పటేల్, ఆలయ కమిటీ చైర్మన్ ప్రభాకర్ రావు కుల్కర్ణి తదితరులు ఉన్నారు.



పేదల ఆత్మగౌరవానికి ప్రతీక చేయూత పింఛన్లు

మంత్రి దామోదర్ రాజనర్సింహా..

టేక్మాల్ మండలంలో 568 మంది అర్హులకు నూతన పింఛన్ల మంజూరు..

బొడ్మట్‌పల్లిలో లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసిన వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా.

పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని వెల్లడి..

ఇందిరమ్మ ఇళ్లు, వడ్డీలేని రుణాలతో మహిళా సాధికారతకు పెద్దపీట..!

టేక్మాల్, నవంబర్ 15: (ప్రజా జ్యోతి ప్రతినిధి)

సమాజంలోని అట్టడుగు వర్గాలైన ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, గీత మరియు చేనేత కార్మికులకు ఆర్థిక భద్రత కల్పించి, వారు ఆత్మగౌరవంతో జీవించే భరోసా ఇచ్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం నూతన చేయూత పింఛన్లను మంజూరు చేస్తోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పష్టం చేశారు. ఆదివారం మెదక్ జిల్లా టేక్మాల్ మండలం బొడ్మట్‌పల్లిలోని శ్రీరామ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో, టేక్మాల్ మండలానికి చెందిన లబ్ధిదారులకు ఆయన పింఛన్ మంజూరు ఉత్తర్వులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. టేక్మాల్ మండల వ్యాప్తంగా అర్హులైన 568 మందికి నూతన పింఛన్లను మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ఎలాంటి రాజకీయ వివక్ష లేకుండా పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలను అందిస్తున్నామని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలనే లక్ష్యంతో మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ లేకుండానే లక్షల రూపాయల వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని మంత్రి వివరించారు. ఇందిరమ్మ క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, డ్రోన్ల నిర్వహణ వంటి ఆధునిక రంగాల్లో మహిళలకు ఉపాధి కల్పిస్తున్నామన్నారు. సన్నబియ్యం పంపిణీ, గృహజ్యోతి ఉచిత విద్యుత్ పథకాలతో పేదల కుటుంబాలకు అండగా నిలుస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో గుడిసెలు లేని సమాజాన్ని నిర్మించేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్నామని, ప్రతి నియోజకవర్గానికి ఏటా 3,800 ఇళ్లు మంజూరు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. మిగిలిన అర్హులందరికీ విడతలవారీగా ఇళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. టేక్మాల్, అల్లాదుర్గం, రేగోడ్, ఆందోల్ వంటి వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించి, స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, డీఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య,







డీఆర్డీఓ పీడీ శ్రీనివాసరావు, మెదక్ ఇన్‌ఛార్జి ఆర్డీఓ రామకృష్ణ, టేక్మాల్ ఎంపీడీవో సత్యనారాయణ, ఆర్ఐ నరసింహులు, టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పట్లోళ్ల విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు నిమ్మ రమేష్, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠోత్సవం

– శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు.. – భక్తులకు అన్నదాన వితరణ

శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 15:

శివ్వంపేట మండల కేంద్రంలోని సుమారు 500 సంవత్సరాల చరిత్ర కలిగిన పురాతన శ్రీ సీతా లక్ష్మణ సమేత కోదండరామ స్వామి దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠోత్సవాన్ని ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామ పురోహితులు శాస్త్రుల పురుషోత్తమ శర్మ,రాజశేఖర్ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణలు,శాస్త్రోక్త సంప్రదాయాల నడుమ ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి.ప్రముఖ వేద పండితులు కీ.శే. శాస్త్రుల అనంతరామ శర్మ,కీ.శే. శాస్త్రుల విశ్వనాథ శాస్త్రి దివ్య ఆశీస్సులు,మార్గదర్శకత్వాన్ని స్మరించుకుంటూ సంప్రదాయబద్ధంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ధ్వజస్తంభ ప్రతిష్ఠతో ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.అదేవిధంగా కీ.శే. పబ్బ అంజయ్య,రామవ్వ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు పబ్బ రమేష్ గుప్తా,స్వరూపారాణి,మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో అన్నప్రసాదాన్ని



స్వీకరించారు.ఆలయ అభివృద్ధి, ధార్మిక కార్యక్రమాలకు దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్లు,ఉపసర్పంచ్ ఇసుగారి మల్లేష్,పురోహితులు దేవదత్త శర్మ, చంద్రశేఖర శర్మ,కుమార శర్మ,బ్రహ్మశ్రీ గంగవరం నారాయణ శర్మ,గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు,గ్రామ పెద్దలు,భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేటలో మిన్నంటిన అయ్యప్ప నామస్మరణ..

ఇరుముడులతో శబరిమలకు పయనమైన 18 మంది స్వాములు!





సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:

సదాశివపేట పట్టణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. 'స్వామియే శరణం అయ్యప్ప' అనే శరణు ఘోషతో పట్టణ వీధులు మారుమోగాయి. 41 రోజుల కఠిన మండల దీక్షను పూర్తి చేసుకున్న అయ్యప్ప స్వాములు ఇరుముడులు ధరించి శబరిమల యాత్రకు బయలుదేరారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం.సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో ఇరుముడి మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. గురుస్వామి ఎర్ర నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో 41 రోజుల పాటు అత్యంత నియమనిష్ఠలతో మండల దీక్షను పూర్తి చేసుకున్న 18 మంది అయ్యప్ప స్వాములు, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గురుస్వామి చేతుల మీదుగా ఇరుముడులు ధరించారు.?అనంతరం స్వాములందరూ ఊరేగింపుగా గ్రామ దేవత శ్రీ దుర్గమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు. అక్కడ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, యాత్ర నిర్విఘ్నంగా సాగాలని ఆశీస్సులు తీసుకున్నారు. భక్తుల జయజయధ్వానాలు, 'స్వామియే శరణం అయ్యప్ప' అనే నామస్మరణల మధ్య స్వాములు శబరిమల యాత్రకు పయన మయ్యారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో గురుస్వాములు ఆర్ఐ సుధాకర్ గౌడ్, చెన్నాకర్ స్వామి, గోన శంకర్ స్వామిలతో పాటు పలువురు భక్తులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాములకు ఘనంగా వీడ్కోలు పలికారు.

విద్యుత్ మరమ్మతులు.. రేపు నాలుగు గంటల పాటు సరఫరా నిలిపివేత

- కల్హేర్, ఫతేపూర్ సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాల ప్రజలు సహకరించాలి

కల్హేర్, నవంబర్ 15, ప్రజాజ్యోతి:



కల్హేర్ మండలంలోని విద్యుత్ వినియోగదారులు, రైతులకు ముఖ్య గమనిక. 33/11 కేవీ కల్హేర్, ఫతేపూర్ సబ్‌స్టేషన్లలో మరమ్మతు పనుల కారణంగా సోమవారం (నవంబర్ 16) ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు నారాయణఖేడ్ ఏడీఈ నాగిరెడ్డి తెలిపారు. ఈ విద్యుత్ అంతరాయం కల్హేర్ టౌన్, కల్హేర్ ఏజీయల్, పోమ్య నాయక్ తండా, కొత్తచెరువు, మార్డి, ఇంద్రనగర్, జాజి నాయక్ తండా, ఇంద్రనగర్ తండా, ఫతేపూర్, బీబీపేట్ గ్రామాల పరిధిలో ఉంటుందని పేర్కొన్నారు.విద్యుత్ మరమ్మతుల పనులకు సహకరించడంతో పాటు ముందస్తుగా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని గృహ విద్యుత్ వినియోగదారులు, రైతులకు నాగిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

కోటి రూపాయలతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం.. నాణ్యతకు తిలోదకాలు!

నిర్మాణ పనుల నాణ్యతపై అధికారుల పర్యవేక్షణ కరువు?

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:

ప్రజాధనం అంటే ప్రజల సొమ్ము. ఆ నిధులతో చేపట్టే ప్రతి అభివృద్ధి పనిలో నాణ్యత, పారదర్శకత, జవాబుదారీతనం తప్పనిసరిగా ఉండాలి. కానీ సదాశివపేట మున్సిపల్ పరిధిలో రూ. 1కోటి ప్రభుత్వ నిధులతో నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ పనుల నాణ్యతను ఇంజనీరింగ్ విభాగం అధికారులు గాలికి వదిలేశారు. పట్టణ అభివృద్ధి, మునిసిపాలిటీకి ఆదాయం రావాలన్న లక్ష్యంగా కోట్లాది రూపాయలు వెచ్చించి మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అయితే నిర్మాణ పనుల్లో వినియోగిస్తున్న సిమెంట్, ఇసుక, స్టీల్ తదితర నిర్మాణ సామగ్రి నాణ్యతపై స్థానికంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నారా? ఇంజినీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పనులను పరిశీలిస్తున్నారా? అన్న ప్రశ్నలు ప్రజల్లో తలెత్తుతున్నాయి.కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మిస్తున్న భవనం దశాబ్దాల పాటు ప్రజలకు ఉపయోగపడాల్సి ఉంది. అలాంటి నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వకుండా పనులు కొనసాగితే భవిష్యత్తులో భవనం మన్నికపై ప్రభావం పడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.





పర్యవేక్షణ ఎక్కడ?

నిర్మాణ పనులకు సంబంధించిన అంచనా వ్యయం, నాణ్యతా ప్రమాణాలు, ఉపయోగించాల్సిన మెటీరియల్ వివరాలు, కాంట్రాక్టు నిబంధనలు ప్రజలకు అందుబాటులో ఉండాలి. పనులు నిబంధనల ప్రకారం జరుగుతున్నాయా లేదా అన్నది సంబంధిత మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సిన బాధ్యత ఉంది. సిమెంట్, ఇసుక, స్టీల్ నాణ్యతపై అవసరమైన పరీక్షలు నిర్వహించి నిర్మాణ నాణ్యతను నిర్ధారించాల్సిన అవసరం ఉంది.

అధికారులు స్పందించాలి..

కోటి రూపాయలతో చేపట్టిన ఈ నిర్మాణ పనులపై ఉన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత మున్సిపల్ పాలకవర్గం, సంబంధిత అధికారులపై ఉంది. నిర్మాణ పనులకు సంబంధించిన నాణ్యతా పరీక్షలు నిర్వహించి, వాటి నివేదికలను ప్రజలకు వెల్లడించాలి. పనుల్లో ఎక్కడైనా నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలి.

ప్రజాధనం.. ప్రజల ఆస్తి!

ప్రభుత్వ నిధులతో నిర్మించే భవనాలు కేవలం కాంట్రాక్టర్లకు పనులు కల్పించే ప్రాజెక్టులు మాత్రమే కావు. అవి ప్రజల ఆస్తులు. నాణ్యతతో కూడిన నిర్మాణమే ప్రభుత్వ నిధులకు నిజమైన విలువను చేకూరుస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను సమగ్రంగా తనిఖీ చేసి, నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

దౌల్తాబాద్ జిల్లా పరిషత్ లో రాష్ట్ర70వ వాలీబాల్ టోర్నమెంట్ సందర్శించడం

క్రీడలతోనే ఆరోగ్యవంతం

- క్రీడాపోటిల్లో గెలుపోటములు సహజమ్

- ఎంపీ రఘునందన్ రావు

హత్నూర 15నవంబర్ (ప్రజాజ్యోతి)

మండల్ పరిధిలో దౌల్తాబాద్ లో ఆదివారం నాడు స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 70వ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలను పరిశీలించారు.ఈక్రీడా పోటీలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ క్రీడలవల్ల మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు.కాగా క్రీడల్లో గెలుపోటములు సహజమని ఓటమిని గెలుపుకు నాందిగా భావించి గెలిచే వరకు పోరాడాలన్నారు. క్రీడలో విద్యార్థి విద్యార్థినిలు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి కనబరుచ్చాలన్నారు.ఈపోటిల్లో ఉమ్మడి పది జిల్లాలకు చెందిన బాలికలు,బాలురు అండర్ 14విభాగంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాపగారి రమేష్ గౌడ్ సంఘసాని సురేష్ పాపగారి పెద్ద రమేష్ గౌడ్ మండల అధ్యక్షుడు నాగబాబు గౌడ్ నర్సాపూర్ మండల అధ్యక్షుడు నీలి నాగేష్ బిట్ల మహేష్ తోట రాజు ఉపాధ్యాయులు విద్యార్థులు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



హత్నూర లో డీజేఎఫ్ మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

- మండల గౌరవ అధ్యక్షుడిగా కిషన్ రావు

- అధ్యక్షుడిగా మద్దెల పోచయ్య

- డీజేఎఫ్ 11వ రాష్ట్ర మహాసభలకు విజయవంతం చేయాలి



హత్నూర్ 15నవంబర్ (ప్రజాజ్యోతి)

దళిత జర్నలిస్టుల హక్కుల సాధన, ఐక్యత, సంక్షేమమే లక్ష్యంగా దళిత జర్నలిస్టుల ఫోరం (డీజేఎఫ్) హత్నూర మండల కమిటీని ఆదివారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.డీజేఎఫ్ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి ముక్కగల్ల యాదన్న,ఆర్గనైజింగ్ సెక్రటరీ వరిగుంతం శంకర్ ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించి కమిటీ ఎన్నిక ప్రక్రియను నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మండల గౌరవ అధ్యక్షుడిగా మీనంపల్లి కిషన్ రావు,అధ్యక్షుడిగా మద్దెల పోచయ్య, ఉపాధ్యక్షుడిగా నాయికోటి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా పరమేషుల కిష్టయ్య,సహాయ కార్యదర్శిగా కొండేగల్ల శ్రీధర్, కోశాధికారిగా బక్కోల్ల ప్రతాప్ ఎన్నికయ్యారు.కార్యవర్గ సభ్యులుగా బ్యాగరి శ్రీహరి,వరిగుంతం శంకర్, ఆవుల మల్లేష్,నీరుడి మనోహర్,తూర్పాటి రమేశ్, బ్యాగరి పద్మారావు,నాయికోటి పవన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ముక్కగల్ల యాదన్న మాట్లాడుతూ ఈ నెల 18న సంగారెడ్డిలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో



నిర్వహించనున్న డీజేఎఫ్ 11వ రాష్ట్ర మహాసభలకు జర్నలిస్టులందరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.దళిత జర్నలిస్టుల హక్కులు,భద్రత,సామాజిక న్యాయం,అక్రిడిటేషన్,హెల్త్ కార్డులు, ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య,ఇళ్ల స్థలాలు,ఇళ్ల నిర్మాణం తదితర అంశాలపై మహాసభల్లో చర్చించి తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని జర్నలిస్టులందరూ పెద్దఎత్తున తరలివచ్చి రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.

భగవాన్ బిర్సా ముండా 151వ జయంతి సందర్భంగా జనజాతీయ గౌరవ దివస్ వేడుకలు

– గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి :--

జన్ జాతీయ గౌరవ్ దివస్ సందర్భంగా భగవాన్ ధర్తి ఆబా బిర్సా ముండా 151వ జయంతి వేడుకలను ఆదివారం సంగారెడ్డి జిల్లా చౌట్కూర్ మండలం బొమ్మారెడ్డిగూడెం గ్రామంలోని ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రామేశ్వరీ దేవి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. స్థానిక వార్డు సభ్యురాలు భవాని కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్ (ఎన్ఐసీ) అధికారుల సహకారంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సందేశాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు, గ్రామ ప్రజలు వీక్షించారు. అనంతరం విద్యార్థులు ఆదివాసీ గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, కళలను ప్రతిబింబించేలా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఉత్సాహంగా ప్రదర్శించారు.ఈ సందర్భంగా జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రామేశ్వరీ దేవి మాట్లాడుతూ, భగవాన్ బిర్సా ముండా గిరిజనుల హక్కులు, ఆత్మగౌరవం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కోసం విశేషంగా కృషి చేసిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని పేర్కొన్నారు. ఆయన త్యాగాలు, పోరాట స్ఫూర్తి భావితరాలకు ఎల్లప్పుడూ ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. గిరిజన వీరుల చరిత్రను, వారి గొప్ప వారసత్వాన్ని యువతకు తెలియ జేయడమే జన్ జాతీయ గౌరవ దివస్ వేడుకల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా గిరిజన



సంక్షేమ అధికారి కార్యాలయ సిబ్బంది ఏ.డి. స్వాతి, రవీందర్, గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్, ఉపసర్పంచ్ రజనీబాయి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గిరిజన నాయకులు, ఇతర గ్రామాల సర్పంచులు, ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ సంక్షేమ అధికారులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.





అత్యవసర సేవలకు అండగా నామ సుభద్రమ్మ మోరియల్ ట్రస్ట్





జహీరాబాద్, నవంబర్ 15(ప్రజా జ్యోతి న్యూస్)

నియోజక వర్గంలో న్యాల్‌కల్ మండలంలో అత్యవసర సేవలకు మద్దతుగా పార్థివదేహం ఉంచేందుకు నామ సుభద్రమ్మ మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షుడు, బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకుడు నామ రవికిరణ్ న్యాల్‌కల్ మండలంలోని పులిలోక లోని చర్చి పాస్టర్‌కు 50,000 రూపాయల విలువైన ఫ్రీజర్ బాక్స్‌ను అందించారు. పులిలోక సమీపంలోని చర్చి పాస్టర్, దైవజనులు ప్రశాంత్ బెంజిమన్ అభ్యర్థన మేరకు ఆదివారం చర్చ్ ప్రాంగణంలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొని ఈ విరాళం అందజేశారు. మండలంలో అత్యవసర పరిస్థితుల్లో చనిపోయిన వారి పార్థివ దేహాలను ఉంచేందుకు పాస్టర్ బృందం గత కొన్ని రోజులుగా ఉచితంగా సేవ చేస్తున్నా రని వారు చేస్తున్న సేవకు మద్దతుగా ఈ సహాయం అందించామని, వారు చేస్తున్న ఈ సమాజ సేవ అభినందనీయమని ట్రస్ట్ అధ్యక్షుడు నామ రవి కిరణ్ తెలిపారు. ఇట్టి సేవను అవసరముగ ప్రజలందరూ ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ దీపక్ అప్పి రాజ్, గంగ్వార్ గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు మిర్జాపూర్ వినోద్, వడ్డీ ఆనందీశ్వర్, కాజా, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆపత్కాలంలో ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్)

- సెట్వీన్ కార్పొరేషన్ చైర్మెన్ గిరిధర్ రెడ్డి

-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా??సిద్దం. ఉజ్వల్ రెడ్డి

జహీరాబాద్, నవంబర్ 15(ప్రజా జ్యోతి న్యూస్)

పట్టణంలో ఆదర్శనగర్ కాలనీ డా?? సిద్దం.ఉజ్వల్ రెడ్డి నివాసంలో సోమవారం జహీరాబాద్ పట్టణం మరియు న్యాల్కల్, మొగుడంపల్లి, కోహీర్, జహీరాబాద్ మండల చెందిన 23 మంది లబ్ధిదారులకు (780000) రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారుడికి సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) చెక్కును సెట్వీన్ కార్పొరేషన్ ఛైర్మన్ గిరిధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా?? సిద్దం.ఉజ్వల్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ శ్రేణులతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆదుకుంటుం దన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని తెలంగాణ ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్దపీట వేస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీని బలోపేతం చేసి ఈ పథకం ద్వారా మరిన్ని వ్యాధులకు ఉచిత చికిత్సను అందు బాటులోకి తీసుకు వచ్చిందని వివరించారు. ఈ సహాయ నిధి చెక్కుల మంజూరు కై కృషి చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహలకు, సెట్వీన్ చైర్మన్ యన్. గిరిధర్ రెడ్డి, డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి లకు చెక్కులు పొందిన లబ్ధిదారుడు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల అధ్యక్షులు నర్సిమా రెడ్డి యూనస్ మున్సిపల్ కౌన్సిలర్స్ నిజాం, సీనియర్ నాయకులు, పట్లోళ్ళ శ్రీకాంత్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి భీమయ్య అశ్విన్ కిరణ్ గౌడ్ దిలీప్ జహీర్ హర్షవర్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

రాయికోడ్ నవంబర్ 15 (ప్రజాజ్యోతి):

ఏనికేపల్లి గ్రామ నాయకుడు మధుకర్ గారి వివాహ వేడుకలో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ప్రత్యేకంగా అభినందించి,పుష్పగుచ్ఛం అందజేసి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నూతన దంపతులను ఆశీర్వదిస్తూ వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ప్రేమానురాగాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చేవెళ్ల విట్టల్, మండల పార్టీ కార్యదర్శి శంకర్, మల్లికార్జున్ పటేల్, అల్లాపూర్ మాజీ సర్పంచ్ ప్రవీణ్ తదితరులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో పీఈటీ రాములుకు మూడు పతకాలు

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక..

పలువురి అభినందనలు

కల్హేర్, నవంబర్ 15, ప్రజాజ్యోతి:

పటాన్‌చెరు మైత్రి మైదానంలో ఆదివారం నిర్వహించిన ఉమ్మడి జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో కృష్ణాపూర్ పాఠశాల పీఈటీ రాములు ప్రతిభ చాటుకున్నారు. వివిధ విభాగాల్లో మూడు పతకాలు సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.400 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం, 100 మీటర్ల పరుగు పందెంలో రజత పతకం, 200 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం సాధించి సత్తా చాటారు. ఈ విజయంతో వచ్చే నెల నిజామాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారు.ఒకే పోటీలో మూడు పతకాలు సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైన పీఈటీ రాములును పలువురు ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు, స్థానికులు అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

